TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-180 పేజీలు:-4 శనివారం 13-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- భారత నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని ట్రంప్ ఆరోపణ
- హర్మూజ్ జలసంధిలో ఈ ఘటన జరిగిందని వెల్లడి
- శాంతి చర్చల నిబంధనలపై ఇరాన్ అబద్ధాలు చెబుతోందని విమర్శ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న భారత నౌకలపై దాడులకు పాల్పడింది


2 లో..

## సముద్రాల్లో దాడులు భారత నావికుల రక్షణపై కేంద్రం కీలక ప్రకటన

- భారత నావికుల భద్రత, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ప్రకటన
- ఒమన్ సమీపంలో 24 మంది భారతీయులతో ఉన్న నౌకపై క్షిపణి దాడి
- విదేశాంగ శాఖ, నౌకాదళంతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని వెల్లడి


2 లో..

బాధిత నావికుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం హామీజాగ్రత్తగా ఉండాలని నావికులు, షిప్పింగ్ సంస్థలకు ప్రభుత్వం సూచనలు సముద్ర వాణిజ్య మార్గాల్లో ఇటీవలి కాలంలో పెరుగుతున్న దాడుల నేపథ్యంలో భారతీయ నావికుల భద్రత, సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని,

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి



- ప్రతి అంశానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందన్న కేటీఆర్
- మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య
- పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన

కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి - మిగతా 2 లో

## బాధితురాలిని పరామర్శించిన హరీశ్ రావు



- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఖమ్మం బాలికను హరీశ్ రావు పరామర్శ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్
- ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడి, భవనంపై నుంచి తోసివేత ఘటన
- తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు
- నిందితుడు గౌస్‌ను పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన అమానుష దాడి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాలికపై లైంగిక దాడికి యత్నించి, ఆమెను ఒక అపార్ట్‌మెంట్ మూడో అంతస్తు నుంచి - మిగతా 2 లో

# తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది

- ఇటీవల పవన్ సభకు అనుమతి నిరాకరించిన తెలంగాణ ప్రభుత్వం
- శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమే అన్న రేవంత్
- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య


2 లో..

తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని,

## మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్



- నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో మమతపై ఓ స్థానికుడి ఫిర్యాదు
- ఓ బహిరంగ కార్యక్రమంలో మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారన్న ఫిర్యాదుదారుడు
- సమాజంలో వైషమ్యాలు పెంచేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదు

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ - మిగతా 2 లో

## కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న తమిళనాడు విజయ్

- ఎంజీఆర్, జయ బాటలో సీఎం విజయ్.. కొల్లూరు మూకాంబిక అమ్మవారికి వెండి కత్తి సమర్పణ
- ఆలయానికి 1.6 కిలోల వెండి ఖడ్గాన్ని కానుకగా సమర్పణ
- ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ఇదే ఆయన తొలి రాష్ట్రేతర పర్యటన
- గతంలో ఎంజీఆర్, జయలలిత కూడా ఇదే ఆలయాన్ని సందర్శించారు
- ఈ పర్యటన పూర్తిగా ఆధ్యాత్మికమైనదేనన్న అధికారులు


2లో

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ శుక్రవారం నాడు కర్ణాటకలోని ఉడుపి జిల్లాలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొల్లూరు మూకాంబికా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, తన మొక్కులో భాగంగా 1.6 కిలోల బరువున్న వెండి ఖడ్గాన్ని కానుకగా సమర్పించారు. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తరపున విజయం సాధించి, మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ రాష్ట్రం వెలుపల పర్యటించడం ఇదే తొలిసారి. ఢిల్లీ నుంచి విమానంలో మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సుమారు 125 కిలోమీటర్ల దూరంలోని ఆలయానికి చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన విజయ్‌కు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం

## అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?



- ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీతో రక్తహీనతను నివారించవచ్చన్న అమిత్ షా
- 80 కోట్ల మందికి ఉచితంగా పోషకాలు నింపిన బియ్యం పంపిణీ
- 2028 డిసెంబర్ వరకు పథకాన్ని పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- ఈ పథకం కోసం రూ. 17,082 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం
- ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పోషకాలతో ఈ బియ్యం తయారీ

దేశంలో రక్తహీనత, పోషకాహార లోపాలను అరికట్టేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం (పోషకాలతో కూడిన బియ్యం) - మిగతా 2 లో

## వాళ్లకు ఎలాంటి విజన్ లేదు

# పాయిజన్ మైండ్!

తిరుపతి సభలో చంద్రబాబు

- తిరుపతిలో 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతోందని వ్యాఖ్య
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల గురించి వివరించిన ముఖ్యమంత్రి
- ప్రధాని మోదీ నాయకత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కొనియాడిన చంద్రబాబు
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా, మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ



2లో

తిరుపతి వేదికగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి (ఎన్డీఏ) ప్రభుత్వం 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప

## విశాఖ మెరైన్ ఇంజినీర్ మృతిపై పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!



- అమెరికా దళాల దాడిలో విశాఖ మెరైన్ ఇంజినీర్ మృతి
- ఒమన్ తీరంలో జరిగిన విషాద ఘటన
- మృతుడు పట్నాల సురేష్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థన
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నడుమ జరిగిన ఓ ఘోర ఘటనలో విశాఖపట్నానికి చెందిన మెరైన్ - మిగతా 2 లో

## మన గొప్ప ఎగుమతి మన ప్రజలే

విశాఖ సదస్సులో నారా లోకేశ్



- నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుందని స్పష్టీకరణ
- స్పీడ్, బ్రాండ్ సీబీఎన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ ప్రత్యేకతలని వెల్లడి
- యువతకు ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లు
- దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని వెల్లడి

వికసిత్ భారత్ నిర్మాణం అనే బృహత్ లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని, - మిగతా 2 లో

# విశాఖ మెరైన్ ఇంజినీర్ మృతిపై పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!

మొదటిపేజీ తరువాయి – ఇంజినీర్ పట్నాల సురేష్ ప్రాణాలు కోల్పోయారు. ఒమన్ తీరానికి సమీపంలో భారత నౌకపై అమెరికా దళాలు జరిపిన దాడిలో ఆయన మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దురదృష్టకర ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “భారత నౌకపై అమెరికా దళాలు జరిపిన దాడిలో విశాఖపట్నానికి చెందిన మెరైన్ ఇంజినీర్ పట్నాల సురేష్ గారు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. ఒమన్ తీరానికి సమీపంలో జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో ఆయన మరణించారన్న వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం చాలా బాధాకరం. సురేష్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ కష్టకాలంలో ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. వారిని ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇస్తున్నాను” అని పవన్ తన ప్రకటనలో తెలిపారు.

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

మొదటిపేజీ తరువాయి – సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బాధితురాలిని పరామర్శించిన హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి – కిందకు తోసేసిన ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంలో వెన్నెముక, పక్కటెముకలు, చేతులకు తీవ్ర గాయాలైన బాధితురాలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. వివరాల్లోకి వెళితే.. జూన్ 6న ఖమ్మంలోని రాపర్తి నగర్‌లో ఈ దారుణం చోటుచేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్, వాచ్‌మెన్ కుమార్తె అయిన సదరు బాలికను పైఅంతస్తులోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. బాలిక ప్రతిఘటిస్తూ కేకలు వేయడంతో, నిందితుడు ఆమెను భవనం పైనుంచి కిందకు తోసేశాడు. మొదట ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించిన కుటుంబ సభ్యులు, బాలిక స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం చెప్పడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై ఖమ్మం పోలీసులు పోక్సో (రూజూరూ) చట్టం కింద కేసు నమోదు చేసి, 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆమె ఆహారం తీసుకుంటోందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ వెల్లడించారు.

### ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పరామర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కాంగ్రెస్ పాలనలో ప్రతిరోజూ 5 నుంచి 6 పోక్సో కేసులు నమోదవుతున్నాయని ఆయన ఆరోపించారు. బాధితురాలికి ప్రభుత్వం తక్షణమే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, మెరుగైన వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిమ్స్‌లో మందులు ఉచితంగా లభించడం లేదని, పేద కుటుంబానికి చెందిన బాధితులు వాటిని బయట కొనాల్సి వస్తోందని ఆయన విమర్శించారు.

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది

మొదటిపేజీ తరువాయి – పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు. ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్

మొదటిపేజీ తరువాయి – హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న భారత నౌకలపై దాడులకు పాల్పడింది ఇరాన్ అని ఆయన ధ్వజమెత్తారు. ఇరాన్ డ్రోన్లతో దాడులు చేసిందని తెలిపారు. అదేవిధంగా, ఇరు దేశాల మధ్య సాగుతున్న శాంతి చర్చల నిబంధనల విషయంలో ఇరాన్ అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం తన సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్ సోషల్’ ద్వారా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. “గత రాత్రి హర్మూజ్ జలసంధిలో భారత నౌకలపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఏ నౌకపై జరిగిన దాడి గురించి మాట్లాడుతున్నారో, మాట్లాడుతున్నారో, అందుకు తగిన ఆధారాలేమిటనే అంశాలను ట్రంప్ స్పష్టంగా పేర్కొనలేదు. ప్రస్తుతం ఇరాన్ నుంచి ఈ ఆరోపణలపై ఎటువంటి స్పందన రాలేదు. శాంతి చర్చలకు సంబంధించి ఇరాన్ వెల్లడిస్తున్న సమాచారానికి, వాస్తవ ఒప్పందాలకు పొంతన లేదని ట్రంప్ ఆరోపించారు. గత కొంతకాలంగా హర్మూజ్ జలసంధి కేంద్రంగా అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరాన్ చమురు ఎగుమతులను అడ్డుకోవడానికి అమెరికా నౌకా దిగ్బంధనాన్ని అమలు చేస్తుండగా, ప్రతిగా ఇరాన్ సైతం వాణిజ్య నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించింది. ఈ క్రమంలోనే ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల్లో భారత నావికులు ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. సెట్టెబెల్లో, మారివెక్స్ వంటి నౌకలపై అమెరికా దళాలు జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించగా, ఈ ఘటనలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

## కొల్లూరు మూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న తమిళనాడు విజయ్



మొదటిపేజీ తరువాయి – పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని, దాదాపు 20 నిమిషాల పాటు గర్భగుడిలో గడిపి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎం.జి. రామచంద్రన్ (ఎంజీఆర్), జానకీ రామచంద్రన్, జె. జయలలిత సైతం ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకోవడం ఒక సంప్రదాయంగా వస్తోంది. వారి బాటలోనే విజయ్ కూడా అమ్మవారిని దర్శించుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విజయ్ పర్యటన సందర్భంగా మంగళూరు విమానాశ్రయం, కొల్లూరు ఆలయ పరిసరాల్లో కర్ణాటక, తమిళనాడు పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఆయన పర్యటన పూర్తిగా ఆధ్యాత్మికమైనదని, ఇందులో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని అధికారులు వెల్లడించారు. దర్శనం అనంతరం విజయ్ తిరిగి చెన్నైకు బయలుదేరి వెళ్లారు.

# మన గొప్ప ఎగుమతి మన ప్రజలే

మొదటిపేజీ తరువాయి – నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సుసంపన్న భవిష్యత్తు కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో జరిగిన ‘డీజీ 100ఎక్స్ ఏపీ’ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మేధావుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని, అందరి లక్ష్యం ఒక్కటేనని.. అదే బలమైన భారతదేశ నిర్మాణమని పేర్కొన్నారు.

### నైపుణ్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం

ప్రపంచం అత్యంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతికతలు పరిశ్రమలను, ఉద్యోగాలను పునర్నిర్వచిస్తున్నాయని లోకేశ్ అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా అసలైన బలం భూమి, సహజ వనరులు కావని, ప్రతిభ కలిగిన మానవ వనరులేనని నొక్కిచెప్పారు. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ దేశానికి అత్యుత్తమ ప్రతిభను అందించిందని, చంద్రబాబు గత పదవీకాలాల్లో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే నేడు సిలికాన్ వ్యాలీ నుంచి సింగపూర్ వరకు తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. మన గొప్ప ఎగుమతి మన ప్రజలేనని, వారిపై పెట్టుబడి పెట్టడం మనందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. విద్య అంటే కేవలం డిగ్రీ సర్టిఫికేట్ ఇవ్వడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియలో ప్రభుత్వం భాగస్వామి కావాలని అన్నారు. అందుకోసం రెండు వారాల్లో “నైపుణ్యం పోర్టల్” ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిన్నటి ఉద్యోగాల కోసం కాకుండా, ఏఐ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని వివరించారు.

### వ్యక్తిగత ఇష్టంతోనే విద్యాశాఖ బాధ్యతలు

ముఖ్యమంత్రి శాఖల కేటాయింపు సమయంలో తాను అడిగి మరీ విద్యాశాఖను తీసుకున్నానని లోకేశ్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. చాలామంది వద్దని వారించినా, తదుపరి తరం నాయకులను ప్రేరేపించే అవకాశం విద్య ద్వారానే లభిస్తుందనే బలమైన నమ్మకంతో ఈ బాధ్యతను స్వీకరించానని తెలిపారు. పిల్లలను నేను హృదయపూర్వకంగా ప్రేమిస్తాను... వారు చూపే ప్రేమ, ఆప్యాయత, నిజాయతీ నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి... అందుకే విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు.

### స్పీడ్, బ్రాండ్ సీబీఎన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించడంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తోందని లోకేశ్ అన్నారు. “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, బ్రాండ్ సీబీఎన్, డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్” తమ ప్రత్యేకతలని అభివర్ణించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమవుతోందన్నారు. దీని ఫలితంగానే గూగుల్ సంస్థ భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీలో పెట్టబోతోందని అన్నారు. ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్ట్‌ను కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా సాధించామని, ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ కోసం 36 రోజుల్లోనే 600 ఎకరాలు అప్పగించామని ఉదాహరణలతో వివరించారు. “ఒక్కసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు, మా ప్రాజెక్ట్” అని ఆయన భరోసా ఇచ్చారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.

### యువతకు ఉపాధి.. 22 పారిశ్రామిక క్లస్టర్లు





రాష్ట్ర యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు. ఫిషరీస్, ఆక్వా, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఫార్మా, ఏరోస్పేస్, డేటా సెంటర్స్ వంటి రంగాల్లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలను ఆయన హృదయపూర్వకంగా ఆహ్వానించారు. విద్యార్థులు ఓటమికి కుంగిపోవద్దని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఓడిపోయినా పట్టుదలతో పనిచేసి చారిత్రక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తమది పారదర్శక ప్రభుత్వమని, సూచనలు, సలహాలను స్వీకరించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీ సంస్థ సీఈవో హేమంత్ సహల్, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డా.సంగీత రెడ్డి, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాళ్లకు ఎలాంటి విజన్ లేదు... పాయిజన్ మైండ్!





మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎన్డీఏ కూటమి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేసి, రెండేళ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలను ప్రజల ముందుంచారు. తన రాజకీయ ప్రస్థానం మొదలైన తిరుపతిలో, ఏడుకొండలస్వామి చెంతన ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని, ఇది తనకు పునర్జన్మ లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు.

### ప్రజా పాలనకు పునరంకితం

2024 ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు ఎన్డీఏ కూటమికి చారిత్రక విజయాన్ని అందించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికే ఈ సభను నిర్వహిస్తున్నామని, ప్రజాసేవకు తమ ప్రభుత్వం పునరంకితమవుతోందని ప్రకటించారు. ఈ రెండేళ్లలో ఏం చేశామో, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏం చేయలేకపోయామో కూడా ప్రజలకు చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని, తమ పాలనలో దాపరికం ఉండదని స్పష్టం చేశారు. కష్టకాలంలో విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఓటేసి రాష్ట్రాన్ని గెలిపించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ ఇచ్చి బతికించిందని, ఈ రోజు ప్రజలు శాంతియుతంగా, తమ ఆస్తులకు రక్షణతో జీవించగలుగుతున్నారంటే అది ఎన్డీఏ పాలన వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

### గత ఐదేళ్ల చీకటి పాలనపై నిప్పులు

గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనను ‘చీకటి పాలన’గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా విధ్వంసం చేశారని ఆరోపించారు. కేంద్ర పథకాలను పక్కనపెట్టి, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. పెట్టుబడిదారులను వేధించి రాష్ట్రం నుంచి తరిమేశారని, యువత భవిష్యత్తును దెబ్బతీశారని అన్నారు. కేంద్రం ఇంటింటికి కుళాయి కోసం రూ.27,000 కోట్లు ఇస్తే, దానిని కూడా వాడుకోలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఉందని విమర్శించారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా అడుగడుగునా వేధించారని, ఎలాంటి నోటీసు లేకుండా తనను 53 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు, చివరికి మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన వాళ్లకు రాష్ట్రాన్ని గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు.

### సంక్షేమంలో మేం చెప్పింది చేశాం

ఎన్ని ఆర్థిక కష్టాలున్నా, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. ‘సూపర్ సిక్స్’ హామీల అమలును ప్రస్తావించారు. ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లను రూ.4,000కు పెంచి, 63 లక్షల మందికి అందిస్తున్నామని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమని అన్నారు. ‘తల్లికి వందనం’ ద్వారా ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఏటా రూ.15,000 ఇస్తున్నామని, ‘శ్రీశక్తి’ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించగా, ఇప్పటివరకు 71 కోట్ల మంది ప్రయాణించారని వెల్లడించారు. ‘దీపం’ కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ‘అన్నదాత సుఖీభవ’ కింద రైతులకు ఏటా రూ.20,000 అందిస్తున్నామని వివరించారు. వీటితో పాటు గీత కార్మికులు, వడ్డెర్లు, నాయి బ్రాహ్మణులు, పాస్టర్లు, ఇమామ్‌లు తదితర అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

### అభివృద్ధి, పెట్టుబడులతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తాం

గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన పెట్టుబడిదారులకు మళ్లీ నమ్మకం కల్పించామని చంద్రబాబు అన్నారు. భూమి, నీళ్లు, అనుమతులు సకాలంలో ఇచ్చి, సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందించడంతో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పరిపాలనలో చెత్త, పరిసరాల్లో చెత్త, మనసుల్లో చెత్తను తీసివేసి ‘స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్’ను నిర్మిస్తున్నామని అన్నారు. చెత్త పన్ను, నాలా చట్టం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేశామన్నారు. దేశంలోనే తొలిసారిగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, ట్రూ–డౌన్ ఛార్జీల ద్వారా తగ్గించి ప్రజలపై రూ.466 కోట్ల భారాన్ని తగ్గించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని గర్వంగా చెప్పారు.

### మోదీ నాయకత్వం దేశానికి శ్రీరామరక్ష

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఓటమి ఎరుగని నాయకుడిగా అభివర్ణించిన చంద్రబాబు, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. మోదీ పాలనలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని, జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, వందే భారత్ రైళ్లు వంటి మౌలిక సదుపాయాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి ప్రయోగాలతో ప్రపంచంలో భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేశారని ప్రశంసించారు. నిన్న జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో కూడా ‘వికసిత్ భారత్’ కోసం ప్రధాని స్పష్టమైన బ్లూప్రింట్ ఇచ్చారని, దేశంతో పాటు రాష్ట్రాన్ని కూడా ముందుకు నడిపిస్తామని అన్నారు.

### రాయలసీమ దశ మార్చే బృహత్ ప్రణాళికలు

రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమను ‘రాళ్ల సీమ’ కాదు, ‘రత్నాల సీమ’గా మార్చే బాధ్యత తనదని పునరుద్ఘాటించారు. ఇక్కడ స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ రాబోతున్నాయని, వచ్చే నెలలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభించి 2028 నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పుట్టపర్తిలో 36 రోజుల్లోనే ఐదో తరం ఫైటర్ జెట్ తయారీ ప్రారంభమైందని, తిరుపతి జిల్లాకు బుల్లెట్ ఫ్యాక్టరీ కూడా వస్తుందని ప్రకటించారు. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, రూ.లక్ష కోట్ల ప్రాజెక్టులతో ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు. వంద రోజుల్లోనే హంద్రీనీవా నీటిని కుప్పంకు తీసుకువచ్చామని, ఈ ఏడాది కళ్యాణి డ్యామ్‌కు కూడా నీళ్లిచ్చి శ్రీశైలం మల్లన్నను, తిరుపతి వెంకన్నను కలుపుతామని స్పష్టం చేశారు.

### తిరుమల పవిత్రతను కాపాడతాం

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను దెబ్బతీసేందుకు గత ప్రభుత్వం కుట్ర చేసిందని చంద్రబాబు తీవ్రంగా ఆరోపించారు. కల్తీ నెయ్యి వంటి సంఘటనలతో స్వామివారిని అపవిత్రం చేశారని, కలియుగ దైవానికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బ్రిటిష్ వాళ్లు కూడా భయపడిన వెంకన్న జోలికి వచ్చిన దుర్మార్గులకు ఈ జన్మలోనే శిక్ష తప్పదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడటానికి కట్టుబడి ఉందని, ఎవరైనా మళ్లీ అపవిత్రం చేయాలని చూస్తే సహించేది లేదని గట్టిగా హెచ్చరించారు.

### విజన్ 2047 లక్ష్యంగా ప్రయాణం

దేశం కోసం ప్రధాని మోదీ ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యంతో పనిచేస్తుంటే, రాష్ట్రంలో తాము ‘స్వర్ణాంధ్ర 2047’ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చంద్రబాబు తెలిపారు. గొడ్డలి పార్టీ (వైసీపీ)కి ఎలాంటి విజన్ లేదని, వారిది పాయిజన్ మైండ్ అని విమర్శించారు. ఫేక్ న్యూస్‌తో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, కానీ తాము ప్రజలను, అభివృద్ధిని నమ్ముకున్నామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్యకర్తలు అందరూ ప్రజలకు సేవకులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తప్పు చేసిన వారు ఎవరైనా, సొంత పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలతో, ప్రజలు మెచ్చే పాలన అందిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు.

## మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్

మొదటిపేజీ తరువాయి – అధినేత్రి మమతా బెనర్జీపై కోల్‌కతాలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఓ స్థానికుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు సమాచారం. గత మార్చిలో ధర్మతలలో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో మమత చేసిన వ్యాఖ్యలు మతపరమైన విభేదాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు సమాజంలో భయాందోళనలు, వైషమ్యాలు పెంచేలా ఉన్నాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. మే నెలలో ఫిర్యాదు అందగా, తాజాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు కూడా టీఎంసీకి సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీలో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందనే చర్చ సాగుతోంది. కొందరు నాయకులు పార్టీకి దూరమవుతుండగా, మరికొందరు తమ రాజకీయ భవిష్యత్తుపై కొత్త నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో నెలకొన్న ఈ పరిణామాలు మమతా బెనర్జీ నాయకత్వానికి పరీక్షగా మారాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు చట్టపరమైన వివాదాలు, మరోవైపు పార్టీ అంతర్గత అసంతృప్తి నేపథ్యంలో టీఎంసీ భవిష్యత్‌పై చర్చ మరింత వేడెక్కుతోంది. ఈ పరిస్థితుల్లో మమతా బెనర్జీ తదుపరి రాజకీయ వ్యూహం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## సముద్రాల్లో దాడులు భారత నావికుల రక్షణపై కేంద్రం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి – ప్రతి నావికుడికి అండగా ఉంటామని స్పష్టం చేసింది. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణించే నావికులకు, నౌకా కంపెనీలకు కీలక సూచనలు జారీ చేసింది. ఇటీవల ఒమన్‌లోని సోహార్‌కు ఈశాన్యంగా 20 నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణిస్తున్న ‘ఎంటీ సెట్టెబెల్లో’ అనే నౌకపై క్షిపణి దాడి జరిగినట్లు వార్తలు వచ్చాయి. పలావు జెండాతో ఉన్న ఈ ట్యాంకర్‌లో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా, వారిలో 24 మంది భారతీయులే ఉన్నారు. ఈ ఘటనతో వాణిజ్య నౌకలకు పొంచి ఉన్న ప్రమాదాలు మరోసారి స్పష్టమయ్యాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కీలక ప్రకటన చేశారు. ప్రతి భారతీయ నావికుడి భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. నావికుల భద్రత కోసం విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత నౌకాదళం, విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, మిత్రదేశాల సముద్రయాన యంత్రాంగాలు, షిప్పింగ్ కంపెనీలతో కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని ఆయన వివరించారు. బాధిత నావికులకు, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆధ్వర్యంలోని సీఫేరర్స్ వెల్ఫేర్ ఫండ్ సొసైటీ (ఎస్‌డబ్ల్యూఎఫ్ఎస్) సిద్ధంగా ఉందని ప్రభుత్వం తెలిపింది. ప్రోటోకాల్ ప్రకారం, ఇలాంటి సంఘటనల్లో మరణించిన నావికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎస్‌డబ్ల్యూఎఫ్ఎస్ అందిస్తుంది.

## అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?





మొదటిపేజీ తరువాయి – పంపిణీ ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాను 2028 డిసెంబర్ వరకు కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల కోట్లాది మంది లబ్ధిదారుల ఆరోగ్యం స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు.

### ఏమిటీ ఫోర్టిఫైడ్ బియ్యం?

ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ప్రత్యేకమైన వంగడం ఏమీ కాదు. మనం రోజూ తినే సాధారణ బియ్యానికే ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి కీలక సూక్ష్మ పోషకాలను జోడిస్తారు. ఈ ప్రక్రియలో బియ్యం గింజలపై పోషకాల పూత పూయడం లేదా పోషకాలతో కూడిన గింజలను సాధారణ బియ్యంలో కలపడం జరుగుతుంది. ఈ బియ్యం రుచి, వాసన, రంగులో సాధారణ బియ్యంలాగే ఉంటాయి. వండినప్పుడు కూడా ఎలాంటి తేడా ఉండదు.

### ఎందుకింత ప్రాధాన్యం?

భారత్‌లో మహిళలు, పిల్లలతో సహా అన్ని వయసుల వారిలో ఐరన్ లోపం వల్ల కలిగే రక్తహీనత (అనీమియా) తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీనూ–5) గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దేశంలో చాలా మందికి అన్నమే ప్రధాన ఆహారం. ఇడ్లీ, దోశ, పులావ్, కిచిడీ వంటి ఎన్నో రకాలుగా బియ్యాన్ని ఉపయోగిస్తారు. అందుకే, ప్రజల ఆహారపు అలవాట్లను మార్చకుండా, వారి రోజువారీ భోజనం ద్వారానే పోషకాలను అందించేందుకు ఫోర్టిఫికేషన్ ఒక సులభమైన, సమర్థవంతమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు ?17,082 కోట్లు కేటాయించింది.

